ముసాయిదా ఓటరు జాబితా విడుదల

జిల్లా ఓటర్లు 10,79,058 మంది • కలెక్టర్ పమేలా సత్పతి వెల్లడి

కలెక్టరేట్, అక్టోబర్ 29 : జిల్లాలోని నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్‌ల పరిధిలో 2025 జనవరి 1నాటికి 18 ఏళ్లు పూర్తి చేసుకోబోయే వారి వివరాలతో కూడిన ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసినట్లు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ఈ జాబితానను సరించి జిల్లాలో ఓటర్ల సంఖ్య 10,79,058 మందికి చేరినట్లు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం పురుషులు 5,28,823 మంది, మహిళలు 5,50,174 మంది ఉన్నట్లు తెలిపారు. 61 మంది ట్రాన్స్‌జెండర్లు, అలాగే, సర్వీస్ ఓటర్లలో 588 మంది పురుషులు, 30 మంది మహిళలు ఉన్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గాల వారీగా కరీంనగర్‌లో 3,66,646 మంది, చొప్పదండిలో 2,34,501 మంది, మానకొండూర్‌లో 2,26,567 మంది, హుజూరాబాద్‌లో 2,51,344 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. పద్దెనిమిదేళ్లు నిండిన వారంతా తమ పేర్లను గ్రామపంచాయతీలు, మునిసిపాల్టీల్లో ప్రదర్శించే ఓటరు జాబితాలో తనిఖీ చేసుకోవాలని సూచించారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో తమ పేర్లు ప్రచురించని పక్షంలో నవంబర్ 29లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. నవంబర్ 9, 10 తేదీల్లో ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో ప్రత్యేక క్యాంపులు సైతం ఏర్పాటు చేస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈఆర్సీని ఒప్పించిన ఘనత కేటీఆర్‌దే: మాజీ ఎమ్మెల్యే సుంకె

చొప్పదండి, అక్టోబర్ 29 : రాష్ట్ర ప్రజలపై కాంగ్రెస్ సర్కారు ₹18,500 కోట్ల విద్యుత్ చార్జీల భారం వేయాలనుకున్నదని, ప్రధాన ప్రతిపక్షంగా వాటిని వ్యతిరేకిస్తూ ఈఆర్‌సీని ఒప్పించిన ఘనత కేటీఆర్‌కే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కొనియాడారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పదేళ్లలో ఏనాడూ బీఆర్ఎస్ సర్కారు విద్యుత్ చార్జీలు పెంచలేదని, కాంగ్రెస్ సర్కారు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్ర చరిత్ర నుంచి ఇప్పటిదాకా ప్రధాన ప్రతిపక్షం వాదనలోని సహేతుకత, న్యాయం విని చార్జీల పెంపు ప్రతిపాదనలను ఈఆర్సీ తిరస్కరించడం ఇదే మొదటిసారి అని తెలిపారు. ఇలాంటి సందర్భం చారిత్రాత్మకమన్నారు. ప్రజలపైన విద్యుత్ భారాన్ని మోపకుండా ప్రభుత్వాన్ని నియంత్రించిన తీరు గొప్పదన్నారు.

జిల్లా జైలును సందర్శించిన కలెక్టర్

రాంనగర్, అక్టోబర్ 29: జిల్లా జైలును కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం సందర్శించారు. జైలు సిబ్బంది గౌరవ వందనం స్వీకరించిన అనంతరం కలెక్టర్, పది స్మార్ట్ టీవీలను జైలు సూపరింటెండెంట్ కె. శ్రీనివాస్‌కు అందించారు. జైలులోని ఖైదీల బ్యారక్‌లు తిరుగుతూ వారికి కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. కిచెన్, క్యాంటీన్, ఖైదీలు స్వయంఉపాధి పొందే ఫ్యాక్టరీ, టైలరింగ్ రూములు, టెలిఫోన్ రూమ్, లైబ్రరీ, హాస్పిటల్ బ్యారక్‌తో పాటు స్టోర్ రూమ్‌కు వెళ్లి సరుకుల నాణ్యతను పరిశీలించారు. కలెక్టర్ ఖైదీల బ్యారక్‌లో టీవీని ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ. జైలు జీవితం గడుపుతున్న వారిలో మానసిక ఆందోళనను దూరం చేస్తూ, వారిలో సత్ప్రవర్తనను పెంపొందించేందుకు వీలుగా అన్ని వసతులు సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా జైలర్లు పి. శ్రీనివాస్, రమేశ్, డిప్యూటీ జైలర్లు ఎ. శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ యోగా పోటీల్లో స్వర్ణ పతక విజేతకు ఘన స్వాగతం

కొత్తపల్లి, అక్టోబర్ 29 : జాతీయస్థాయి సబ్ జూనియర్ యోగా పోటీల్లో తొలిసారిగా స్వర్ణ పతకం సాధించి రికార్డు సృష్టించిన పురాణం దీపక్‌తో పాటు కోచ్ రామకృష్ణకు ఘన స్వాగతం లభించింది. ఈనెల 24 నుంచి 27 వరకు హిమాచల్‌ప్రదేశ్‌లోని ఉనాలో జరిగిన జాతీయస్థాయి యోగాసనా పోటీలో కరీంనగర్ చెందిన పురాణం దీపక్ పసిడి పతకం కైవసం చేసుకున్నాడు. మంగళవారం వరంగల్ రైల్వే స్టేషన్‌కు చేరిన దీపక్‌ను తెలంగాణ యోగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి పూలమాలతో స్వాగతం పలికి అభినందించారు. వరంగల్ నుంచి ప్రత్యేక వాహనంలో వచ్చిన దీపక్‌ను కరీంనగర్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలంగాణ, కరీంనగర్ జిల్లా యోగా అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో పలు క్రీడా సంఘాల బాధ్యులు, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పెద్ద ఎత్తున చేరి హర్షధ్వానాల మధ్య ఘన స్వాగతం పలికారు. ఇక్కడ తెలంగాణ యోగా అసోసియేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి వి. శ్రీనివాస్‌గౌడ్, మానకొండూర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జగన్నాథం, జిల్లా యోగా అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కన్న కృష్ణ తదితరులు ఉన్నారు.

మేం వసతులిస్తం.. మీరు ర్యాంకులివ్వండి

- విద్యార్థులతో రాష్ట్ర మంత్రి పొన్నం
- ఎంజేపీ గురుకులాల ఉమ్మడి జిల్లాస్థాయి క్రీడాపోటీల ముగింపునకు హాజరు

ట్రోఫీ గెలుపొందిన క్రీడాకారులతో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు, కలెక్టర్

తిమ్మాపూర్, అక్టోబర్ 29: 'గురుకులాల్లో సకల వసతులను మేమిస్తాం.. మీరు ర్యాంకులు మాకు ఇవ్వండి'.. అని మంత్రి పొన్నం ప్రభాకర్ విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రం లోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకులాల ఉమ్మడి జిల్లాస్థాయి క్రీడాపోటీల ముగింపు కార్యక్రమం మంగళవారం సాయంత్రం జరుగగా, ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలను సక్రమంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలలంటే నామోషి అనే పదమే లేకుండా చేయాలన్నారు. నేడు ఎంతోమంది ఉన్నత స్థానాల్లో ఉన్నవారు గురుకులాల్లో చదివినవారే నని గుర్తు చేశారు. అన్ని గురుకులాల్లో సోలార్ వాటర్ హీటర్లు, ఆర్వో వాటర్ ప్లాంటు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఒక్కో విద్యార్థికి రెండు జతల నైట్ డ్రెస్సులు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అన్ని వసతులు మేమిస్తాం.. ఉన్నత ర్యాంకులు మీరివ్వండని విద్యార్థులను కోరారు. క్రీడాపోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఎమ్మెల్యేలు డా. కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, కలెక్టర్ పమేలా సత్పతి, ఎంజేపీ సొసైటీ జాయింట్ సెక్రటరీ తిరుపతయ్య, ఆర్సీవో అంజలి, ఎల్ఎండీ ప్రిన్సిపాల్ సరిత తదితరులు పాల్గొన్నారు.

పొన్నంను అడ్డుకున్న విద్యార్థినులు

క్రీడా ముగింపు కార్యక్రమంలో పాల్గొని తిరిగి వెళ్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌ను అదే పాఠశాల ఆవరణలో ఉన్న బీఎస్సీ అగ్రికల్చర్ హానర్స్ విద్యార్థినులు అడ్డుకుని తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. కళాశాలలో ఎలాంటి వసతులు లేవని, ఫీల్డ్ సరిగా లేదన్నారు. పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

బాగా చదవాలి.. ప్రయోజకులు కావాలి

చిగురుమామిడి, అక్టోబర్ 29: విద్యార్థులు బాగా చదవాలని, ప్రయోజకులు కావాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. మంగళవారం మానకొండూర్ వెళ్తూ మార్గమధ్యంలో చిన్న ముల్కనూర్‌లో ఆగిన ఆయన, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాలలో గేమ్స్ జరుగుతున్నాయా.. ఉపాధ్యాయులు విద్యను బాగా బోధిస్తున్నారా.. తదితర అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలని సూచించారు.

సర్వసభ్య సమావేశంలో వార్డు ప్రజల ఆందోళన

హుజూరాబాద్ టౌన్, అక్టోబర్ 29: తమ సమస్యలు పరిష్కరించాలంటూ మున్సిపల్ పరిధి బోర్నపల్లికి చెందిన 14, 24వ వార్డుల ప్రజలు ప్లకార్డులతో మంగళవారం సర్వసభ్య సమావేశంలో ఆందోళనకు దిగారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ గందె రాధిక ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం జరుగుతుండగా.. విలీన గ్రామమైన బోర్నపల్లికి చెందిన ప్రజలు ప్లకార్డులతో నిరసన తెలిపారు. అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చైర్ పర్సన్ గందె రాధిక జోక్యం చేసుకొని సమస్యలు పరిష్కరించి, వసతులు కల్పిస్తామని హామీ ఇవ్వడంతో వారు శాంతించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని చైర్‌పర్సన్ గందె రాధిక కమిషనర్‌ను ఆదేశించారు. అలాగే సర్వసభ్య సమావేశంలో 16 అంశాలకు సభ్యులు ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ కొలిపాక నిర్మల, కమిషనర్ సమ్మయ్య, వార్డు సభ్యులు, అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కండ్లకు గంతలతో యూఎస్ఎఫ్ఐ నాయకుల నిరసన

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 29 : పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్స్, రీయింబర్స్‌మెంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఆర్ఆర్ డిగ్రీ, పీజీ కళాశాల ఎదుట కండ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంద గణేశ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను విస్మరిస్తున్నదని మండిపడ్డారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని, లేకుంటే మంత్రి ఇల్లు ముట్టడిస్తామని తేల్చిచెప్పారు. కార్యక్రమంలో అభిలాష్, ఉమామహేశ్వర్, గణేశ్, కుమార్, స్వామి, సురేశ్, రఫిక్, మహేశ్, ఆనంద్ పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట దీక్ష

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 29: రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్స్ నిధులు విడుదల చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, న్యాయవాది బీమా సాహెబ్, నాయకుడు గజ్జెల శ్రీకాంత్ మాట్లాడారు. రీయింబర్స్‌మెంట్ పైన ఆధారపడి చదువుకుంటున్న పేద మధ్య తరగతి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద్, ఉపాధ్యక్షుడు తిప్పారాపు రోహిత్, నాగుల శ్రీజ, ఇసాక్, సహాయ కార్యదర్శి బోగేశ్వర్, జిల్లా కమిటీ నాయకులు అంబల సందేశ్, సుధీర్, సుష్మిత, నాయకులు సంతోష్, ఎండీ నిహాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్రిడ్జి జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళన

గన్నేరువరం, అక్టోబర్ 29: మైలారం మైసమ్మ గుట్ట వద్ద నుంచే కరీంనగర్‌కు బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని బ్రిడ్జి జేఏసీ నాయకులు మంగళవారం మైసమ్మ గుట్ట వద్ద ఆందోళన చేశారు. ఈ సందర్భంగా బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపత్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ, చొక్కారావుపల్లె నుంచి ఖాజీపూర్‌కు బ్రిడ్జి నిర్మించడం వల్ల ఎలాంటి ఉపయోగం లేదని, దీనివల్ల కరీంనగర్ చేరుకోవడానికి 28 కిలోమీటర్ల మేర ప్రయాణం చేయవలసి ఉంటుందన్నారు. మైసమ్మ గుట్ట నుంచి బ్రిడ్జి నిర్మాణం చేపడితే కేవలం 9 కిలోమీటర్లు ప్రయాణించి కరీంనగర్ చేరుకోవచ్చని చెప్పారు. అధికారులు మైసమ్మ గుట్ట వద్ద నుంచి కరీంనగర్‌కు బ్రిడ్జి నిర్మాణానికి స్థల పరిశీలన చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ధర్నానిర్వహిస్తామన్నారు. బ్రిడ్జి జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గంగులకు మంత్రి పొన్నం పరామర్శ

ఎమ్మెల్యే మాతృమూర్తి లక్ష్మీనర్సమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి పొన్నం

కార్పొరేషన్, అక్టోబర్ 29: మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌ను మంగళవారం రాత్రి ఆయన నివాసంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శించారు. లక్ష్మీనర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. మంత్రి వెంట ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, నాయకుడు బొమ్మ శ్రీరాం తదితరులు ఉన్నారు.

యాదగిరి శేఖర్ రావు విస్తృత పర్యటన

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 29 : ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు మంగళవారం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. ఇందులో భాగంగా, జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట, ప్రైవేటు విద్యా సంస్థల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలనే డిమాండ్‌తో ఎస్ఎఫ్ఐ చేపట్టిన రిలే దీక్ష కార్యక్రమం పాల్గొని వారికి మద్దతు తెలిపారు. 2020 నూతన విద్య విధానాన్ని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అమలుపరచాలి డిమాండ్ చేశారు. అనంతరం పలు విద్యాసంస్థల్లో యాజమాన్యంతో, ఉపాధ్యాయులతో సమావేశాలకు హాజరయ్యారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. ఇక్కడ ట్రస్మా జిల్లా బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పండ్లు, కూరగాయలపై అవగాహన

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న టీచర్

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 29 : అద్వైత ఇంటర్నేషనల్ పాఠశాలలో జూనియర్ కేజీ విద్యార్థులకు పండ్లు, కూరగాయలపై అవగాహన కల్పించారు. వాటిల్లో ఉండే పోషకాలు, ఉపయోగాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ అనుదీప్ సౌగాని మాట్లాడుతూ, అనుభవాత్మక అధ్యయన పద్ధతిలో విద్యనందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ ప్రిన్సిపాల్ మాధురి, ఉపాధ్యాయులు ఉన్నారు.

బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు

హుజూరాబాద్ టౌన్, అక్టోబర్ 29: రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీల పెంపును విరమించుకోవడంతో మంగళవారం హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు, రైతులు, ప్రజలు సంబురాలు జరుపుకొన్నారు. అనంతరం ఒక రికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఎడవల్లి కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పట్టణాధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్లు తాళ్లపెల్లి శ్రీనివాస్, అపరాధ ముత్యంరాజు, ముక్క రమేశ్, కేసిరెడ్డి లావణ్య, సుశీల, నాయకులు ఇమ్రాన్, మైకేల్ రాజేందర్, పంజాల శ్రీధర్, మోరె మధు తదితరులు పాల్గొన్నారు.

బీఈడీ, ఎంఎస్సీ ఫలితాల విడుదల

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 29 : శాతవాహన యూనివర్సిటీ పరిధిలో బీఈడీ, ఎంఎస్సీ ఫలితాలు విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీరంగ ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అక్టోబర్‌లో నిర్వహించిన బీఈడీ నాలుగో సెమిస్టర్ ఫలితాలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. వివరాలకు www.satavahana. ac.in, http://103.119.113.107:86 చూసుకోవచ్చని పేర్కొన్నారు. అలాగే, ఎంఎస్సీ ఫిజిక్స్ రెండో సెమిస్టర్ ఫలితాలు విడుదల చేశామని, ఆ వివరాల కోసం http://103.119.113.107:85, www.satavahana.ac.in లో చూసుకోవచ్చని పేర్కొన్నారు.

విద్యార్థినులకు ల్యాప్‌టాప్‌ల బహూకరణ

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 29 : శాతవాహన విశ్వవిద్యాలయం ఫార్మసీ కళాశాలలో బీ ఫార్మసీ చదివి జీప్యాట్, నైపర్ పరీక్షల్లో అఖిల భారత స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులను సాధించిన విద్యార్థినులను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య యు. ఉమేశ్ కుమార్ అభినందించి, ల్యాప్‌లాప్‌లు అందజేశారు. విశ్వవిద్యాలయ పరిపాలన భవనంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో అత్యుత్తమ ప్రతిభ చూపిన ఇద్దరు విద్యార్థినులు వై స్నేహ, నందినికి వీసీ ల్యాప్ టాప్‌లు బహూకరించారు. ఇందులో ఒక ల్యాప్ టాప్‌ను అసిస్టెంట్ రిజిస్ట్రార్ వై కిశోర్, హుస్నాబాద్ మండలం జిల్లెల్లగడ్డకు చెందిన ఆల్టో నెట్‌వర్క్స్ అధిపతి రమేశ్ నాంపేల్లి దాతృత్వంతో అందజేయగా, మరొక ల్యాప్ టాప్‌ను లెంకల మల్లేశ్వరీ దేవి, నారాయణ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమార్తె లెంకల సుజాతా దేవి సమకూర్చారు. మరో ఇద్దరు విద్యార్థులు సాయి కిరణ్, బి పల్లవికి రూ. 10 వేల నగదు ప్రోత్సాహకాన్ని విశ్వవిద్యాలయం తరపున బహూకరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీశైలం, అసిస్టెంట్ రిజిస్ట్రార్ వై కిశోర్, అధ్యాపకుడు క్రాంతి రాజు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీల్లో గందరగోళం

- సెలక్షన్స్‌లో అక్రమాలు జరిగాయంటూ తలిలదండ్రుల ఆవేదన
- పోటీలను రద్దు చేస్తున్నట్లు కార్యదర్శి ప్రకటన

కొత్తపల్లి, అక్టోబర్ 29 : కరీంనగర్ జిల్లా కొత్తపల్లి కేంద్రంగా మంగళవారం తేజస్ జూనియర్ కళాశాల మైదానంలో ప్రారంభమైన 68వ రాష్ట్రస్థాయి కళాశాలల అండర్ -19 బాలబాలికల ఆర్చరీ పోటీలు గందరగోళాన్ని సృష్టించాయి. ఈ పోటీలకు కరీంనగర్, మహబూబ్ నగర్, ఆదిలాబాద్, రంగారెడ్డి, వరంగల్, ఖమ్మం, హైదరాబాద్ జిల్లాల నుంచి సుమారు 75 మంది క్రీడాకారులు హాజరవగా, ఇండియన్ స్టైల్, కంపౌండ్, రికర్వ్ విభాగాల్లో ఎంపిక పోటీలు నిర్వహించారు. కాగా ఎంపిక పోటీల్లో అవకతవకలు జరిగాయని, సెలక్షన్ లిస్ట్ ప్రకటించలేదని, తక్కువ స్కోర్ సాధించిన వారిని ఎంపిక చేశారంటూ పలు జిల్లాలకు చెందిన తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. పోటీల నిర్వహణ కార్యదర్శి జీ మధుజాస్సన్ కారును సైతం అడ్డగించారు. క్రీడాకారుల తల్లిదండ్రులు ఆందోళనతో పోటీలను రద్దు చేస్తున్నట్లు ఎస్జీఎఫ్ కళాశాల కార్యదర్శి జీ మధుజాస్సన్ ప్రకటించారు. నిర్వాహకులపై అసత్య ఆరోపణలు చేయడం వల్ల స్టేట్ ఆర్చరీ అబ్జర్వర్ డాక్టర్ బీ లక్ష్మయ్య, తాను ఈ టోర్నీని రద్దు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అయితే, నిర్వాహకుల తప్పిదాలు ఎక్కడ బయటపడుతాయోనేనని భావించి పోటీలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారని, క్రీడాకారుల భవిష్యత్తు అయోమయంలో పడిందని, దీనికి ఏం సమాధానం చెప్తారని క్రీడాకారుల తల్లిదండ్రులు ప్రశ్నించారు. దీనిపై జిల్లా ఉన్నతాధికారులకు, రాష్ట్ర, జాతీయ క్రీడా సంఘాల ప్రతినిధులకు ఫిర్యాదు చేస్తామని చెప్పారు.

బ్రెయిన్ స్ట్రోక్ పేషెంట్‌ను రికవరీ చేయచ్చు

- నాలుగున్నర గంటల్లోపు తీసుకురావాలి
- మెడికవర్ ఇంటర్వెన్షనల్ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ సంజయ్ కమిన్వార్

మాట్లాడుతున్న మెడికవర్ ఇంటర్వెన్షనల్ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ సంజయ్ కమిన్వార్

విద్యానగర్, అక్టోబర్ 29: బ్రెయిన్‌స్ట్రోక్ వచ్చిన పేషెంట్‌ను నాలుగున్నర గంటల లోపు దవాఖానకు తీసుకువస్తే కంప్లీట్ రికవరీ చేసే అవకాశం ఉంటుందని మెడికవర్ ఇంటర్వెన్షనల్ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ సంజయ్ కమిన్వార్ తెలిపారు. వరల్డ్ బ్రెయిన్ స్ట్రోక్ డే సందర్భంగా మంగళవారం కరీంనగర్ మెడికవర్ దవాఖానలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటకు చెందిన 40 ఏళ్ల నగేశ్ అనే వ్యక్తికి సడెన్ బ్రెయిన్ స్ట్రోక్ రాగా, నాలుగు గంటల్లోపు దవాఖానకు వచ్చారని, వెంటనే డయాగ్నసిస్ చేసి ఐవీ త్రాంబోలసిస్ ఇంజక్షన్ ఇచ్చి మూడు రోజుల్లో రికవరీ చేసి డిశ్చార్జ్ చేసినట్లు తెలిపారు. ఇలా 300 మందిని రికవరీ చేసినట్లు తెలిపారు. సమావేశంలో క్రిటికల్ కేర్ నిపుణులు డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, సూపరింటెండెంట్ డాక్టర్ రవిమల్లారెడ్డి, హాస్పిటల్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, మార్కెటింగ్ హెడ్ కోట కర్ణాకర్ పాల్గొన్నారు.

క్రిబ్ కో ఎరువుల కంపెనీ రిప్రజెంటివ్ జనరల్ బాడీ సభ్యుల ఎన్నిక

క్రిబ్‌కో ఎరువుల కంపెనీ 10వ రిప్రజెంటివ్ జనరల్‌బాడీ ఎన్నికైన సభ్యులు

చొప్పదండి, అక్టోబర్ 29: క్రిబ్ కో ఎరువుల కంపెనీ 10వ రిప్రజెంటివ్ జనరల్‌బాడీ సభ్యుడిగా చొప్పదండి ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ వెల్మ మల్లారెడ్డి ఎన్నికయ్యారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహకార సంఘాల నుంచి ఐదుగురు చైర్మన్‌లు ఏకగ్రీవంగా ఎన్నికవగా, ఇందులో గంభీరావుపేట చైర్మన్ కొండూరి రవీందర్ రావు, పొరండ్ల చైర్మన్ సింగిరెడ్డి స్వామిరెడ్డి, అల్మాస్పూర్ చైర్మన్ వుచ్చిడి మోహన్ రెడ్డి, చొప్పదండి చైర్మన్ వెల్మ మల్లారెడ్డి, కల్లెడ చైర్మన్ అన్నమనేని సందీప్ రావు ఉన్నారు. వీరిని క్రిబ్ కో రాష్ట్ర మార్కెటింగ్ మేనేజర్ రామకృష్ణయ్య అభినందించారు.

అకౌంట్స్ ఆఫీసర్ అవినీతిపై విచారణ

తెలంగాణచౌక్, అక్టోబర్ 29 : ఆర్టీసీ వరంగల్ రీజియన్ అకౌంట్స్ ఆఫీసర్‌గా పనిచేస్తూ అవినీతి ఆరోపణల నేపథ్యంలో సస్పెండ్ అయిన లావణ్యపై కరీంనగర్ రీజియన్ కార్యాలయంలో మంగళవారం ఉన్నతాధికారులు విచారణ జరిపారు. గతంలో ఆమె కరీంనగర్ రీజియన్ అకౌంట్స్ ఆఫీసర్‌గా పని చేశారు. అద్దె బస్సు యజమానులు, ఒప్పంద ఉద్యోగుల జీతాల చెల్లింపులో అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో ఉన్నతాధికారులు ఆమెను సస్పెండ్ చేశారు. కాగా, ఆర్ఎం సుచరిత చైర్మన్‌గా ఉన్న విచారణ కమిటీ మంగళవారం వరంగల్, కరీంనగర్ అద్దె బస్సుల యజమానులను విచారించింది.

న్యాక్ బృందం సందర్శన

కరీంనగర్ రూరల్, అక్టోబర్ 29: బొమ్మకల్ బైపాస్‌లోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర డిగ్రీ కళాశాలను న్యాక్ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా కళాశాలలో సదుపాయాలు, బోధనా పద్ధతులు పరిశీలించారు. కళాశాలలోని విద్యా ప్రమాణాలపై బృందం సభ్యులు అధ్యయనం చేశారు. నాణ్యతా ప్రమాణాల ఆధారంగా గ్రేడ్ కేటాయించేందుకు నివేదికను షీల్డ్ కవర్‌లో బెంగళూరులోని నేషనల్ అసెస్మెంట్ అక్రిడేషన్ ప్రాంతీయ కార్యాలయానికి పంపించారని ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా శాతవాహన విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ ఉమేశ్‌కుమార్ ప్రత్యేక అభినందిస్తూ డిగా న్యాక్ బృందాన్ని కలిశారు. కార్యక్రమంలో టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మాలల ఐక్యత అభివృద్ధి సమావేశాన్ని విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న సమావేశం కన్వీనర్, కో-కన్వీనర్లు, సలహాదారులు

తెలంగాణచౌక్, అక్టోబర్ 29: మాలల సమస్యలపై చర్చించడం కోసం వచ్చే నెల 3న నగరంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్న మాలల ఐక్యత అభివృద్ధి సమావేశాన్ని విజయవంతం చేయాలని సమావేశం కన్వీనర్ ఈసరి జనార్దన్ పిలుపునిచ్చారు. నగరంలోని ప్రజా మిత్ర సంఘ కార్యాలయంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడ